ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక, న్యూజెర్సీ తెలుగుకళా సమితి, రాజాలక్ష్మి ఫౌండేషన్
సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ

# నీక్కావాలసింది

కె. ఉషారాణి

అబ్బ ! ఇక్కడా ! !

ముక్కుకు కర్చీఫ్ అడ్డం పెట్టుకున్నా, ఆ రుమాలు మడతలను తోసుకుని వస్తోంది దుర్గంధం. వేసు కొచ్చిన ఫారిన్ స్ప్రే ఆ కంపు ముందు ఉనికిని పోగొట్టుకుంది.

అనిల చుట్టూ చూసి ముఖం చిట్లించింది.

ఒక వైపు పర్వతంలా పేరుకుపోయిన నగరంలోని చెత్త, మరోవైపు గోదావరి కన్నా బిగ్గరగా శబ్దం చేస్తూ పారుతున్న మురుక్కాలువ. నువ్వా, నేనా అని పోటీలా పడుతూ కుళ్ళు వాసనలను గాలిలో కలిపేస్తున్నాయి.

"ఇక్కడికి ఎవ్వరూ రారు నీలూ ?" చుట్టూ చూస్తూ చెప్పాడు నిఖిల్.

"అంతేమరి. మనుషులెవ్వరూ రారు. కడుపు కాలిన వీధి కుక్కలు తప్ప." అక్కసుగా అంది.

"ఏం ?" బిక్కమొగంతో అడిగాడు." బాగాలేదా ?"

"ఏమిటి బావుండేది ? మరో ఐదు నిముషాలి క్కడుంటే మలేరియా వస్తుంది. పదండి పోదాం ?" గిరుక్కున వెనక్కి తిరిగింది.

"అదికాదు నీలూ ! ఇది ఏకాంత ప్రదేశమే !"

"అవునవును. అంతర్జాతీయ ఏకైక...ఏకాంత... రోద ప్రదేశం." గబ గబా ముందుకు నడిచి బైక్ ప్రక్కన నిల్చుంది.

"కొత్త పెళ్లాం ఏం కావాలంటే కూడా అర్థం చేసుకోలేని అమిత మేధావి మగడా ! ఆహా. నా భాగ్యమేమందునో !"

బైక్ చప్పుడులో ఆమె అనుకున్నది నిఖిల్ కు వినపడ లేదు.

x x x

అది నిఖిల్ ఆఫీసు. నిఖిల్ ఆత్మీయుడు, సహు ద్యోగి రాజీవ్ అతను చెప్పిన దంతా విని రెండు చేతులూ జోడించి దండం పెట్టాడు.

"వ్వా ! వ్వా ! ఏంటెస్టురా బాబూ ! కొత్త పెళ్ళాన్ని చెత్తకుప్పల దగ్గరకు ఏకాంతం కోసం తీసుకెళ్ళావా ? వారెవ్వా మొగుడా !

"ఛీ నోర్మూయ్. " కసిరాడు నిఖిల్. "ఏకాంతం... పిట్ట కూడా వుండకూడదక్కడ అంది. మన సిటీలో అంత కన్నా మంచి చోటు ఎక్కడుం టుంది ?"


"చిన్న సవరణ. మంచి చోటు కాదని మురికి పేట అను. బావుంటుంది. "నిఖిల్ నెత్తిన మొట్టాడు.' 'ఓరి నిఖిల నారాయణా ! ఆడవాళ్ళ మనసు పెళ్ళికి ముందే అర్థమై పోయుండాలి. నువ్వనలే చదివేస్తాం కాండిటేటువి. ఏ మాత్రం ఎడ్యుకేషన్ లేని గున్నాయ్ వెధవలందరూ మొగు లైపోతే...ఆ పెళ్ళాల పరిస్థితి... అయ్యో పావం ! వి పిటీ దెమ్. అన్నట్టు మీ ఆవిడ అనిల కదూ ! ప్చ్..ప్చ్.. పూర్ గర్ల్ !"చంపేస్తావా ! నేను పోయినట్టు సంతాప సభ పెట్టావేం ?"

"సంతాపం నువ్వ పోనందుకే ఫ్రెండూ !"

"ఫ్రెండు...సిగ్గు మాలిన స్నేహితుడా ! నా అవస్థ చూసి నవ్వేడవకు.. వలహా ఏడు."

"చెప్పడం నాకిచేయే.. మరి నువ్వు బుద్ధికి బృహ స్పతి వాయే ! ఫాలో కాగలవా అని అనుమానం.'

"మరీ రెచ్చిపోకురా ! మర్యాద దక్కదు. నాగ్గాన్ని కోపమొచ్చిందనుకో ! !" చూపుడు వేలు కోపంగా ఆడిస్తున్న నిఖిల్ వేలు పట్టి ఆపాడు.






"వాళ్లేరా ! వీళ్లు రాని కొళాయిల కెంత విలువో, వేటగాని నీ కోపానికంతే విలువ. అయినా ఏళ్ళనాటి ఫ్రెండువి. నిన్నాదుకోవడం స్నేహ ధర్మం. ఈ రోజు యినా మీ ఆవిడ కోరిక తీర్చే మార్గం ఆలోచించు. అంతర్జాతీయ మురుక్కాలువలు, ప్రాంతీయ పాకీ దొడ్లూ ఏకాంత ప్రదేశాలుగా ఎన్నుకోకుండా కొంచెం ఆరు బయట, ఆకాశం చూసుకో ! గాలి, వెలుతురూ గమనించు. మనుషులుండ కూడదంది కానీ పురుగ్గూడా తొంగి చూడకూడదన్లేదుగా ! కాబట్టి కొంచెం.. సందడి కనిపించని చోటే మీటింగ్ స్పాటెట్టుకో ! పో ! బెస్ట్ ఆఫ్ లక్ !"

—నిఖిల్ ఆనందంగా బైక్ స్టార్టు చేశాడు.

× × ×

అది ఆరుబయలు ప్రదేశం.

ఆకాశం ఆరేసిన మడి బట్టలా శుభ్రంగా, స్వచ్ఛం దంగా వుంది. అక్కడక్కడా విరుగుల్లాంటి మబ్బు మునకలు. బాగా విశాల మయిన ప్రదేశం కావడంతో గాలి, వెలుతురు పుష్కలంగా వున్నాయి.

"ఎలావుంది నీలూ ?" కళ్లెగరేసి అడిగాడు నిఖిల్.

"ఇక్కడా !" ఆమె ఇబ్బందిగా చుట్టూ చూస్తుం డగనే అతను వెళ్లి పట్టాల పక్కనున్న రాళ్ళ గుట్ట మీద సెటిల్ అయి పోయాడు.

"రా, కూర్చో ! ఎవ్వరూ రారు. ఊరు 14 కి.మీ.ల దూరం." అతడి మాటను వెంగిస్తూ దూరంగా వస్తూ దగ్గర పడింది. గూడ్స్ బండి.

అది దూరంగా వెళ్తే వరకూ చెవులు మూసు క్కూర్చుంది అనిల.

"డోంట్ వర్రీ నీలూ ! ఇవ్వాళ్టో మరే బండి లేదు." నిఖిల్ చెప్పడం పూర్తవనే లేదు.

"హెయ్..హె హెయ్.." ఒకటి వెనక ఒకటిగా యాభై అరవై గొర్రెల్ని పట్టు దాటిస్తున్నాడు ఓ కుర్రాడు. ఎరుపు, నలుపు, తెలుపు రంగుల గొర్రెల్ని వరుసగా లెక్కెడుతూ అవి మొత్తం వెళ్లే దాకా కాలక్షేపం చేసింది. నిఖిల్ కయితే అప్పుడేం మాట్లాడాలో అర్థం కూడా కాలేదు. పైగా అందుకు అవకాశమూ లేదు. ఎందుకంటే నిఖిల్‌కు డస్ట్ ఎలర్జీ. గొర్రెల అడుగుజాడల దాటికి రేగిన దుమ్ముకు దగ్గుతూ, తుమ్ముతూ అవస్థ పడ్తున్నాడతను.

"ఏమండీ ! వెళ్లి పోదాం పదండి."

"అదికాదు నీలూ !" ఎర్రబడ్డ ముఖమెత్తి ఏదో చెప్పబోయాడు. అంతలో దూరంగా మరో రైలు కూత పెట్టింది.

"చాల్లెండి. " బుస్సుమంది అనిల." రైలయ్యాక గేదెలు..అదయ్యాక గూడ్సూ.. ఈ లోగా మరో గొర్రెల బ్యాచు.. మీ దగ్గులు..తుమ్ములు.. గొప్ప ఏకాంత ప్రదేశం సెలెక్ట్ చేశారు. పదండి పదండి." ఆమె లేచి నడుస్తోంటే బతిమాలుతూ వెంట వచ్చాడు." అదికాదు నీలూ ! నా మాట విను. ఆగు. అదే. ఆగమంటే."

"ఇదిగో ! మళ్లీ మాట్లాడారంటే ఆ వచ్చే రైలు కింద తల పెడతానంతే ! చేసిన శుభకార్యం చాలు. నడవండి ఇంటికి."

ఇక ఆ బెదిరింపుతో కిక్కురు మన్లేదు నిఖిల్.

× × ×

"ఊ.. ప్రతి రొమాంటిక్ సీనుకు క్లైమాక్సు మాయి సైడ్ ఇందన్నమాట. ఫ్త్.. ఫ్త్.. నిన్ను తిట్టడానికి కొత్త మాటలు రాయాలిరా వెధవా !" రాజీవ్ నిఖిల్ చెవులు మెలితేశాడు గట్టిగా.

"చెవులూ, ముక్కూ మూసుకునే ప్రదేశాలకు తీసుకెళ్లి ఏం హింస పెడ్తున్నావురా ఆవిడను ! ?"

"నీ గోడి జాలి ఆవిడ మీద కాదు. నా మీద ఒలక బోయ్. ముందు ముందు పరువు దక్కదు. ఓ ఐడియా పారేసి పుణ్యం కట్టుకోరా ఫ్రెండూ ! "

"ఏం చెయ్యమురా ! చెప్పిందేదీ సరిగ్గా ఫాలో కావు. పోన్లే. నీకు ఔట్ డోర్లు అచ్చిరాలేదేమో

! ఇండోర్‌లో పెట్టు ప్రోగ్రాం. ఏ హోటల్ కో.. మరే సినిమాకో తీసుకెళ్ళు."

"హోటలంటే ఫ్యామిలీ లేడీస్ రారు గానీ రెండోది బెటరు. అయినా సినిమా హాల్లో ఏకాంతం దొర కుతుందంటావా !"

"ఓరి అరతులం తెలివి వెధవా ! ఏకాంత ప్రదేశం అంటే మనుషులెవరూ లేని చోటు మాత్రమే కాదురా ! మనుషులు మనల్ని గమనించని చోటు కూడా..! కాబట్టి ఓ మంచి సిన్మాహాలు చూసుకో ! మగాడి నని పించుకో ! గో ఎహెడ్."భుజం తట్టి బైక్ ఎక్కించాడు రాజీవ్.

x x x

దేవి 70 ఎం.ఎం.

విపరీతమయిన రష్‌గా వుంది థియేటర్ ముందు.

"అందర్నూ సినిమా చాలా బావుందన్నారు నీలూ !" భార్యను జనం మధ్య నడిపిస్తూ చెప్పాడు నిఖిల్. " నువ్వలా నిలబడు నేను వెళ్ళి టిక్కెట్స్ తెస్తాను." అనిలను ఓ పక్క నిలబెట్టి క్యూలో దూరాడు. కొండ వీటి చేంతాడంత క్యూ కదిలి నిఖిల్ వంతు వచ్చేసరికి బుకింగ్ కట్టేశారు. "టికెట్లు దొరకలేదు " అంటు అనిల ముందుకెళ్ళి నిలబడ్డం అవమా నంగా తోచింది. నిఖిల్‌కు. అందుకే రెట్టింపు ధర ఇచ్చి బ్లాకులో రెండు టిక్కెట్లు కొనేశాడు. డబ్బు చేతికొచ్చి టిక్కెట్లు నిఖిల్ కందించాక చల్లగా చెప్పాడా కుర్రాడు." సారూ ! ఓ సీటు ఓ రోలో వుంది. ఓ సీటు మరో రో లో వుంది. ఎడ్జస్టయి పోండి. " నిఖిల్ కు బుర్ర తిరిగి పోయింది. కానీ ఏం చేస్తాడు పాపం ! ? మెల్లిగా టిక్కెట్లతో వెళ్ళి అనిల ముందు నిలబడ్డాడు. అనిల అప్పటికే విసుగెత్తి వుందేమో.. "టిక్కెట్లు దొరికాయా ? ఇంటికెళ్ళి పోదామా ? అనడిగింది. "తెచ్చాను నీలూ ! కానీ." తలదించుకుని చెప్పాడు. "రెండూ ఒకే చోట దొరక లేదు మరి. పోనీ.లోపలి కెళ్ళాక ఆ సీటు వాళ్ళని రిక్వెస్టు చేసి ఎడ్జస్టవుదామా ?"

## వర్షా జ్ఞానోదయం

రెండు, మూడు హిందీ సిని మాల్లో సెకెండ్ హీరోయిన్స్‌గా నటిం చిన వర్షా ఉస్గాండర్ "ఇటీవల కాలంలో నాకు సినిమాలంటే చాలా అసహ్యం అంటోంది. దానిక్కారణం సినిమాల్లో ఎన్నాళ్ళు బట్టలు విప్పకొని నటిస్తాం.." అని అసహనం ప్రదర్శిస్తోంది. దానికి కారణం 'ఝాన్సీ కి రాణి' అనే టి.వి సీరియల్‌లో ఆమె ధరించిన ఝాన్సీ పాత్రకు చాలా రెస్పాన్స్ రావడమే. ఇక నుంచి అలాంటి పాత్రలే వేస్తా నా టాలెంటన్ను నిరూపించుకుంటానని అంటోంది బాలీవుడ్ బాల. ఇదెన్నాళ్ళో చూద్దాం.


— సూర్యవంశీ

"ఎందుకూ ! మనం చేసే పని సినిమా చూడ్డమేగా ! విడివిడిగా కూర్చున్నా కనపడుతుంది. పదండి. "అనిల కోపంగా నడుస్తోంటే అనుసరించక తప్పలేదు నిఖిల్‌కు. మొత్తం మీద బి-25 లో నిఖిల్, ఎఫ్-1 4లో అనిల కూర్చుని సినిమా చూసి బయటకొచ్చారు.

"సినిమా చాలా బావుంది కదూ ? దారిలో హుషారుగా అడిగాడు నిఖిల్.

"ఊ. మరి మీరు ముచ్చటగా మూడోసారి ఎన్నుకున్న ఏకాంత ప్రదేశమాయె ! బావుండదూ !? ' ' ఎకసెక్కంగా వచ్చిన ఆ జవాబుతో మళ్ళీ మాట్లాడలేదు నిఖిల్.

x x x




"ఏమండీ ! పెద్దబ్బాయి, కోడలు, పిల్లలు పండగకు వాళ్ళ ఊరు వెళ్తున్నారు." న్యూస్ పేపరు చదువుతున్న రంగధాం ముందు కాఫీ కప్పు పెట్టింది సరోజమ్మ.

" మంచిదే, వెళ్ళి రానీ !"

"మరి మనం కూడా ఈ పండక్కి మా తమ్ముడి దగ్గరకు వెళ్తున్నాం. టిక్కెట్లు ఈ రాత్రికే బుక్ చెయ్యండి."

"ఏమిటి కథ, ఉన్నట్టుండి మా ఆవిడకి పుట్టిల్లు గుర్తుకొచ్చింది ?" నవ్వాడాయన.

"కారణం లేకుండా ఏపనైనా చేసిందా మీ.. ఈ .. ఆవిడ !!" భర్తకు దగ్గరగా జరిగింది.." నాకెందుకో అనుమానంగా వుంది. చిన్నాడూ, కోడలు పిల్లల మధ్య.. ఏదో అర్థంకానిది జరుగుతోంది. అబ్బాయి.. అమ్మాయి ముందు తలదించుకుంటున్నారు."

"ఆ. మూడుముళ్ళువడేటప్పడే అమ్మాయిలు తల దించుకుంటారు. ఆ తర్వాత లైఫంతా ఆ బాధ్యత అబ్బాయిలదే ! ఇది లోకంతీరు శ్రీమతీ !"

"మీ స్వానుభవాలను లోకం నెత్తిన ఎందుకూ రుద్దడం.. ఇలా ఆ చెవిపారేసి చెప్పినట్టు చెయ్యండంతే !"

భర్త చెవిలో గుసగుసలాడింది. ఆమె. అంతా విన్న రంగధాం హాయిగా నవ్వేశాడు.

"ఈ తతంగమంతా అబ్బాయి పరువునిలపడానికా.. లేక అమ్మాయి ముచ్చటతీరడానికా ?"

"ఎలాగయినా అనుకోండి. చెప్పినది మాత్రం మర్చిపోకండి. ముందు వెళ్ళి టిక్కెట్లు బుక్‌చేసి రండి. " భర్తను బలవంతంగా వీధిలోకి నెట్టింది. అంతలో అనిల మేడమేదిగదినుంచే వచ్చింది.

"అత్తయ్యా ! అక్కయ్య, పిల్లలు కనిపించరేం ?"

"షాపింగ్ వెళ్ళారమ్మా ! ఈ రోజు మధ్యాహ్నం వాళ్ళు ఊరెళ్తున్నారు."

"ఏ ఊరు ?"

"వనజ వాళ్ళ పుట్టింటికి పండగ కదూ ?"

"ఇప్పడేం పండగత్తయ్యా !"

"పిల్చే వాళ్లుంటే ప్రతి రోజూ పండగే ! మర్చిపోయావా ! ఎల్లుండే కృష్ణాష్టమి. అన్నట్టు నువ్వు బి.హెచ్.ఇ.ఎల్. లో మీ పెద్దమ్మ వాళ్ళింటికి వెళ్తానన్నావుగా ! వెళ్ళిరారాదూ !"

"ఈ రోజే వెళ్లనా ? ఆయనకి చెప్పనా ?" ఉత్సాహంగా అంది.

"వాడికి ఆఫీసులో తీరుతుందో లేదో ! ఎదురింటిఫోనాకు చెప్తాను. తనతో వెళ్ళి సాయంత్రానికంతా వచ్చెయ్."

"థ్యాంక్యూ అత్తయ్యా ! మా మంచి అత్తయ్య." అనిల హుషారుగా పరిగెత్తింది.

x x x

నిఖిల్ కాలుగాలిన పిల్లిలా హాలంతా కలయ దిరుగుతున్నారుడు.

గోడ మీద గడియారం ఏడున్నరను చూపుతోంది.

అనిల ఇంకా రాలేదు. ఆమె కోసం చాలా ఆతంగా ఎదురు చూస్తున్నాడు.

ఆఖరుకు 8–40 అవుతుండగా వీధిలో ఆటో చప్పుడు వినిపించింది. అనిల గొంతు కూడా వినవడింది.

నిఖిల్ చప్పన వీధి తలుపు ఓరగా వేసి మేడ మీదికి పరిగెత్తాడు.

అనిల ఇంట్లోకి వచ్చింది. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది.

వరండాలో భర్త స్కూటర్ కనిపించింది. కానీ భర్తే కనిపించలేదు.

అత్తయ్య, మామయ్యల అలికిడే లేదు.

"అత్తయ్యా! మామయ్యా !" పిలుస్తూ గదులన్నీ తిరిగింది. ఎక్కడా ఎవరూ వున్న జాడలేదు.

ఆఖరు ప్రయత్నంగా వీధి తలువు మూసి మేడ మెట్లు ఎక్కింది.

అనిల అడుగుల చప్పుడు దగ్గర పద్తున్న కొద్దీ నిఖిల్‌కు ఎక్కడ లేని టెన్షన్ పెరిగిపోతూ వుంది.

"వస్తోంది అనిల, వచ్చేస్తోంది. ఇదంతా చూడ గానే ఎలా ఫీలవుంతుందో !"

చాటునుండీ అనిల రాకకు ఎగ్జయిటింగ్‌గా ఎదురు చూస్తున్నాడు.

అనిల రానే వచ్చింది. మేడ మీద గదిలో ఏర్పాట్లు చూసి ఆమె కళ్ళు విశాలంగా అయ్యాయి. బుగ్గల్లోకి ఆవిరి ఎగిసి పడి కందిపోయింది. ముఖం. తెల్లటి మల్లె పువ్వులాంటి పక్కమీద గులాబీ రేకుల సంతకం.

"నీలూ ! ఐ లవ్ యు.. నిక్కీ.."

ప్రక్కనే బొందు మల్లెల పళ్ళెం మధ్యలో అగరొత్తుల ధూప రేఖలు. గదంతా గుబాలిస్తున్న కోర్కెల పరిమళం.

అనిలకు శోభనంరాత్రి గుర్తుకొచ్చి అదెంతో చప్పగా అనిపించింది.

పూలజడ, అందంగా వుంది వాతావరణం.

"బ్యూటీఫుల్ !" అప్రయత్నంగా అనేసింది.

"అంతేనా !" నిఖిల్ మెల్లిగా ఆమె దగ్గరకు వచ్చాడు.

"మార్వలెస్ అంటావనుకున్నా !"

"సోనీ..మార్వలెస్."

"ప్చ్.. ప్చ్.. అంతేనా.. ఎక్సలెంట్ అంటావనుకున్నా !" అతడి చేతులు ఆమె భుజాలను ఎప్పుడో చుట్టేశాయి.

"ఎక్సలెంట్.."

"ప్చ్, అంతేనా !" నిఖిల్ కొంటెగా నవ్వాడు.

"ప్రొపోజ్ చేస్తావనుకున్నా !!"

అప్పటికి అతడి కొంటెతనం అర్థమై కిలకిలా నవ్వింది.

## 'మూడే' ఏళ్ళు

కనకమ్మ: ఏమిటే విమలమ్మా నీకు బిడ్డలు పుట్టలేదని ఇంతకాలం దిగులుపడ్డావు. ఇప్పుడు ఏడాదికి ఒక్కరు చొప్పున 3 సంవత్సరాలలో ముగ్గుర్ని కన్నావు కదే.

విమలమ్మ: మా ఆయన్ని 3 సంవత్సరాల క్రితం ఆఫీసులో సస్పెండ్ చేశారు వదినా. ఆయన ఈ మూడేళ్ళు నాగురించే ఆలోచించారు.

–ముద్దా విజయలక్ష్మి

"ఎలా వుంది ఈ ఏకాంతం ?" ఆమె జడలో జాజుల్తో ఆడుకుంటూ అడిగాడు.

"ఉన్నట్టుండి హఠాత్తుగా ఎలావచ్చాయీ యిన్ని తెలివి తేటలు !" భర్తను ఆరాధనగా చూసింది. "ఇంట్లో ఎవ్వరూ కనిపించలేదు. ఎక్కడ దాచావందర్నీ !"

"నేను దాచలేదు. వాళ్ళే దాటుకున్నారు. అమ్మా, నాన్నా ఊరెళ్లారు. వారందాకా రారు. ఈ ఏడు రోజులూ మనకి ఈ కాంత ఏకాంత సేవే !" ఆమె కళ్ళల్లోకి చూసి నవ్వాడు." అసలీ ఏర్పాట్లన్నీ అమ్మ ఐడియా. తెలుసా"

"ఛ.. అత్తయ్యకి చెప్పారా !" సిగ్గుతో ఎర్రబడింది అనిలముఖం.

"నేను చెప్పలేదు. అమ్మే కనిపెట్టింది. మనక్కావల్సిందేమిటో అమ్మ కర్థమై పోయింది. అవునూ ! నాకు తెలియకడుగుతా ! మనకంటూ ఓ గదుంది కదా ! అయినా ఎందుకు ఏకాంతం.. ఎవ్వరూ వుండని చోటు అంటూ మొండికేశావ్ ! ఆమె చెవి దగ్గర గుసగుసగా అడిగాడు." నన్నేం చేద్దామని నీ ఉద్దేశ్యం ?"

"మరే..మరేమో.. పెళ్ళిచూపుల్లో మిమ్మల్ని చూసినప్పటినుంచే.. ఇదిగో.. ఈ గడ్డం కింద నొక్కు నాకు చాలా.. నచ్చింది. పక్క గదిలోంచి నాని గాడి ఏడుపు. ముందు గదిలోంచి మామ గారి గురక.. ప్చ్..ఈ చప్పళ్ళ మధ్య నా కోరిక తీరే మార్గం కనిపించలేదు."

"ఇంతకీ ఏమిటమ్మాయ్.. అంత తీరని కోరిక..?"

"మరేం లేదు. ఈ చిన్ని నొక్కు మీద చప్పుడయ్యేలా ఒక్క పెద్దముద్దు పెట్టాలని.."

పక పక నవ్వా సాగాడు నిఖిల్.

"అదా నీక్కావల్సింది. ఆ చప్పుడెక్కడ గది దాటుతుందోనని భయపడ్డావన్నమాట.. భలేదానివే !" అతడి నవ్వును డామినేట్ చేస్తూ వినిపించింది అనిల తీరిన కోరిక తాలూకు చప్పుడు.


స్పర్శ సైకియాట్రీ క్లినిక్
భారతి నర్సింగ్ హోమ్
D.No: 40-14-4, కూలెక్స్ సందు, బెంజిసర్కిల్, విజయవాడ–10.
ఫోన్: 473131
విజయవాడ నగరంలోని ప్రముఖ ఏకైక మహిళా సైకియాట్రిస్ట్
మానసిక రోగులకు ఈ క్రింది వైద్య సదుపాయం అందజేస్తారు

★ మాదక ద్రవ్యాలు మరియు తాగుడు వంటి దుర్వ్యసనాలకు బానిసలైన వ్యక్తులకు డి–ఎడిక్షన్ మరియు కౌన్సిలింగ్
★ బిహేవియర్ థెరపీ ( ప్రవర్తనశైలిలో మార్పు తెప్పించుట)
● అందరితో కలవలేనివారికి
● సిగ్గు, బిడియం ఎక్కువ వున్నవారికి
● అందరి ముందు మాట్లాడలేనివారికి
● టెన్షన్ గలవారికి
● ఫోబియా గలవారికి
● డిప్రెషన్ వున్నవారికి

★ మైరెటల్ కౌన్సిలింగ్ వైవాహిక జీవితంలోని కలతలను సరిదిద్దుకోవడానికి
★ పిల్లల మానసిక సమస్యలకు
★ సైకోసిస్, న్యూరోసిస్ మరియు ఇతర మానసిక రుగ్మతలకు
★ కెరియర్‌కు సంబంధించిన ప్రాబ్లెమ్‌లకు
★ పర్సనాలిటీ డెవలప్‌మెంట్
★ జ్ఞాపకశక్తి మరియు ఏకాగ్రత మెరుగుపరచుకోవడానికి చిట్కాలు

ఇవే సమస్యలకే కాకుండా మీకున్న అపోహలు, అనుమానం, ఇతర మానసిక రుగ్మతల సమస్యల పరిష్కారానికి మరియు చికిత్సకు, సలహాలకు సంప్రదించండి.

డాక్టర్ పి. విజయలక్ష్మి
M.B.B.S., D.P.M., P.G.D.G.C.
(మానసికవ్యాధి నిపుణులు)